బాలుడికి అరుదైన శస్త్ర చికిత్స



చికిత్స పొందిన బాలుడితో డాక్టర్లు జానకిరామ్, శ్రీకాంతబాబు

కర్నూలు(హాస్పిటల్): పిల్లల్లో అరుదుగా కనిపించే సమస్య క్రానిక్ కాల్సిఫిక్ పాంక్రియాటైటిస్. అంటే దీర్ఘకాలం పాటు క్లోమంలో రాళ్లు ఏర్పడటం. లక్ష మంది పిల్లల్లో 126 మందికి మాత్రమే ఈ సమస్య ఉంటుంది. ఈ సమస్య కారణంగా తీవ్రమైన కడుపు నొప్పి, జ్వరం, ఇతర సమస్యలతో బాధపడుతు న్న రితిక్ అనే పదేళ్ల బాలుడికి కర్నూలు కిమ్స్ ఆస్పత్రి వైద్యనిపుణులు ఫ్రేస్ ప్రొసీజర్ అనే శస్త్రచికిత్స చేసి సమస్య పరిష్కరించారు. వివరాలను శుక్రవారం సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డాక్టర్ ఎస్.జె.జానకి రామ్, పీడియాట్రిక్ సర్జన్ డాక్టర్ ఎం.శ్రీకాంత బాబు వివరించారు. 'రితిక్‌కు ఐదేళ్ల వయ సు ఉన్న ప్పటి నుంచి సమస్య ఉందన్నారు. దీనివల్ల పాం క్రియాస్ (క్లోమం)లో పెద్ద సంఖ్యలో రాళ్లు ఏర్పడ్డాయి. తద్వారా విపరీతమైన కడుపునొప్పి వచ్చేది. బాలుడిని చికిత్స కోసం తమవద్దకు తీసు కురావడంతో ఎంఆర్‌ఐ పరీక్ష చేసి సమస్య తెలుసు కున్నాం. పీడియాట్రిక్ సర్జన్ డాక్టర్ ఎం.శ్రీకాంత బాబు, తాను కలిసి ఫ్రేస్ ప్రొసీజర్ విధానంలో బాలుడి పాంక్రియాస్‌ను తెరిచి రాళ్లను తొలగించాం. పాడైన కొంత కణజాలాన్ని, కొంత చిన్న పేగును కత్తిరించి ఆ రెండింటినీ కలిపి కుట్లు వేశాం. ప్రస్తు తం బాలుడు కోలుకుంటున్నట్లు వివరించారు.

వరాలివ్వమ్మా.. వరలక్ష్మీ

- భక్తిశ్రద్ధలతో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు
- అమ్మవారి ఆలయాల్లో భక్తుల సందడి


సామూహిక వ్రతంలో భక్తులు


సూర్యనారాయణ స్వామి ఆలయంలో మహా గౌరీ దేవి


హారతి తీసుకుంటున్న భక్తులు


గోదాగోకులంలో అమ్మవారికి హారతి ఇస్తున్న భక్తులు


భరత మాత ఆలయంలో మహిళల పూజలు


వ్రతం ఆచరిస్తున్న భక్తులు


లలితాపీఠంలో..


త్యాగరాజ రామాలయంలో..


లలితా సుందరేశ్వరి

కర్నూలు కల్చరల్: శ్రావణ మాసం శుక్రవారంను పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లాలోని ప్రధాన ఆలయాలు, అమ్మవారి ఆలయాలతో పాటు భక్తుల గృహాల్లో వరలక్ష్మీ వ్రతాలను అత్యంత భక్తి శ్రద్ధలతో ఆచరించారు. మంగళ తోరణాలు కట్టి శ్రావణ లక్ష్మీని సాదరంగా ఆహ్వానించారు. పండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి కథలను వివరించారు. వేలాది మంది ముత్తయిదువులు సమీప ఆలయాలకు వెళ్లి అమ్మవారి సమక్షంలో వ్రతాన్ని నోచారు. వాయినాలు ఇచ్చి పుచ్చుకోవడంతో పాటు అమ్మవారికి ఒడి బియ్యం పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మ వారికి ఊంజల్ సేవ నిర్వహించారు. జిల్లాలో శ్రీశైలం, మహానంది, అహోబిలం, నందవరం చౌడేశ్వరీ దేవి ఆలయం, మంత్రాలయం, ఉరుకుంద ఈరన్న స్వామి ఆలయం, నాగలాపురం సుంకులాపరమేశ్వరీ ఆల యం, వెంకాయపల్లి ఎల్లమ్మ ఆలయాలతో పాటు కర్నూలు నగరం సప్తగిరి నగర్ మణికంఠ అయ్యప్ప స్వామి ఆలయ ఆవరణలోని చౌడేశ్వరీ దేవి ఆలయం, పాతనగరంలోని చిన్న అమ్మవారి శాల, పెద్దఅ మ్మవారి శాల, నిమిషాంబదేవి ఆలయం, కాళికాంబ దేవి ఆలయం, మాతా అంబా భవాని ఆలయం, లలితా పీఠం లలితా సుందరేశ్వర ఆలయం, ఆరోరాన గర్ రాజరాజే శ్వరీ దేవి ఆలయం, సూర్యనారాయణ స్వామి ఆలయం, వీఆర్ కాలనీ, కృష్ణానగర్, సంకల్ బాగ్‌లోని వెంకటేశ్వర స్వామి ఆలయాలు, దేవనగ ర్‌లోని సత్యనారాయణ స్వామి ఆలయం, నాగిరెడ్డి రెవె న్యూ కాలనీలోని భరత మాత ఆలయం, హరిశ్చంద్ర శరీన్ నగర్‌లోని త్యాగరాజ సీతారామాలయాల్లో వ్రతాలు ఆచరించారు.

తల్లిపాలతో పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం



తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొన్న వైద్యులు, బాలింతలు

కర్నూలు(హాస్పిటల్): తల్లిపాలతో పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని పీడియాట్రిక్స్, నియోనెటాలజిస్టులు డాక్టర్ ఆర్.మురార్జి, డాక్టర్ కె.సింధూరరెడ్డి, గైనకాలజిస్టులు డాక్టర్ శిల్పాచౌదరి పెద్దపాల్ల, డాక్టర్ టి.జ్యోత్స్న చెప్పారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్థానిక మెడికవర్ హాస్పిటల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తల్లిపాల ప్రాముఖ్యత గురించి గర్భి ణులు, బాలింతలకు వైద్యులు వివరించారు. తల్లిపాలలో ఉండే పోషకాలు, రోగనిరోధక శక్తి బిడ్డకు ఆరోగ్యవంతమైన జీవితం అందించడంలో కీలకపాత్ర పోషిస్తాయని, తల్లిపాలతో పెరిగే శిశువులకు జీర్ణసమస్యలు తక్కువగా ఉండే అవకాశం ఉందన్నారు. శిశువులకు కనీసం ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే పట్టాలన్నారు. అనంతరం ఆస్పత్రి క్లస్టర్ హెడ్ వై.మహేశ్వరరెడ్డి చేతుల మీదుగా పిల్లల తల్లులకు బేబీ కిట్స్ అందించారు.

నేడు నగరంలో విద్యుత్ కోతలు

కర్నూలు(అగ్రికల్చర్): ఈ నెల 9వ తేదీ రెండవ శనివారం కర్నూలు నగ రంలోని విద్యుత్ సబ్ స్టేషన్లలో మె యింటెనెన్స్ పనులు చేపడుతున్నట్లు విద్యుత్ శాఖ అర్బన్ డీఈ నాగప్రసాద్ తెలిపారు. ఇందువల్ల నగరంలో ఉద యం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. వినియోగదా రులు సహకరించాలని కోరారు.